మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



# మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి రూరల్, మే 13 ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకొని లారీలను తొందరగా పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు. మంగళవారం రాజనగరం వరి కొనుగోలు కేంద్రాన్ని, చిట్యాల వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. అకాల వర్షాలు పడుతుండడంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను త్వరగా దించుకొని వెంటనే తిరిగి పంపాలని మిల్లర్లకు సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని మిల్లర్లకు సూచించారు. వెంకటేశ్వర మిల్లులో ధాన్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. రాజనగరం వరి కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన వడ్లను కలెక్టర్ పరిశీలించారు. తేమశాతం వచ్చిన వెంటనే వడ్లు తూకం వేసి మిల్లుకు పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిల్లులో ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## ఎల్ఆర్ఎస్ రాయితీ

# గడువు పొడిగింపు



జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, మే 13,ప్రభాతవార్త:** ప్రజల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకొని అక్రమ లేఅవుట్లను 25 రాయితీతో క్రమబద్ధీకరణ చేసుకునేందుకు గడువును ..తెలంగాణ ప్రభుత్వం మే, 31వ తేదీ వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు గాను, జోగులాంబ గద్వాల జిల్లాలో 47,063 దరఖాస్తులకు గాను 25,710 మందికి 25 ఫీ ఇంటిమేషన్ పంపగా, కేవలం 6165 మంది (23.98 ) మాత్రమే లిళిళీ ఫీజు కట్టడం జరిగినదని, ఇందులో గ్రామ పంచాయతిలో 20,459 దరఖాస్తులకు గాను 14,313 మందికి 25 ఫీ ఇంటిమేషన్ పంపగా, కేవలం 2661 మంది (18.59 ) మాత్రమే లిళిళీ ఫీజు కట్టడం జరిగినదని, 4 పురపాలికలలో 26,604 దరఖాస్తులకు గాను 11,397 మందికి 25 ఫీ ఇంటిమేషన్ పంపగా, కేవలం 3504 మంది (30.74 )మాత్రమే లిళిళీ ఫీజు కట్టడం జరిగినది. అధిక దరఖాస్తులు ఉన్, గద్వాల పురపాలక సంఘం పరిధిలో 14,387 దరఖాస్తులకు గాను 4 వేల మందికి 25 ఫీ ఇంటిమేషన్ పంపగా, కేవలం 1845 మంది మాత్రమే లిళిళీ ఫీజు కట్టడం జరిగినదని, అయిజ పురపాలక సంఘం పరిధిలో 9845 దరఖాస్తులకు గాను 5244 మందికి 25 ఫీ ఇంటిమేషన్ పంపగా, కేవలం 1158 మంది మాత్రమే లిళిళీ ఫీజు కట్టడం జరిగినదని, వడ్డేపల్లి పురపాలక సంఘం పరిధిలో 1941 దరఖాస్తులకు గాను 1787 మందికి 25 ఫీ ఇంటిమేషన్ పంపగా, కేవలం 379 మంది మాత్రమే లిళిళీ ఫీజు కట్టడం జరిగినదని, ఆలంపూర్ పురపాలక సంఘం పరిధిలో 431 దరఖాస్తులకు గాను 366 మందికి 25 ఫీ ఇంటిమేషన్ పంపగా, కేవలం 122 మంది మాత్రమే లిళిళీ ఫీజు కట్టడం జరిగినదని జిల్లా కలెక్టర్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని జిల్లాలో ఇంకా ఎల్ ఆర్ ఎస్ ఫీజు కట్టని 19,545 మంది సద్వినియోగం చేసుకోవాలని, లిళిళీ ఫీజు కట్టేందుకు మీ ప్లాట్ లకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నా, ఆయా మునిసిపాలిటీలలో నేరుగా వెళ్లి సమస్య పరిష్కరించుకొనగలరని మరియు గ్రామ పంచాయతి పరిధిలో ప్లాట్ల ఫీజు చెల్లింపు చేయుటకు ఏదైనా సమస్యలు ఉన్నా ఆ గ్రామ పంచాయతి కార్యదర్శిని కాని, జిల్లా పంచాయతి అధికారి కార్యాలయంలో కాని వెళ్లి సమస్య పరిష్కరించుకొనగలరని లేదా ద్వారా నేరుగా తమ దరఖాస్తులు పరిశీలించుకొని ఎల్ ఆర్ఎస్,ఫీజు చెల్లింపు చేయవచ్చని, ఫీజు కట్టిన వారికి లి1, లి2, లి3 లాగిన్ లలో వెరిఫికేషన్ చేసి వెంటనే ప్రొసీడింగ్ కూడా జారి చేయడం జరుగుతుందని ఇందుకు అందరూ దరఖాస్తు దారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున అందరు ప్లాట్ యజమానులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొనుటకు తెలియజేయనైనది.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్,మే13 ప్రభాతవార్త :**నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.56కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ సమీకృత భవన నిర్మాణ పనులను మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ భవన నిర్మాణ పనులలో వేగం పెంచాలన్నారు. కలెక్టరేట్ భవన నిర్మాణ మ్యాప్‌ను పరిశీలించారు. మ్యాప్ ప్రకారం ఇప్పటివరకు ఏ పనులు ఏఏ దశల్లో కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏది ఏమైనా మరో 6 నెలలలోపు కలెక్టరేట్ పనులు పూర్తి కావాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఈ రాజేందర్, డీ ఈ రాములు, ఏఈలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## గంజాయి సప్లయ్ చేస్తూ

# పట్టుబడిన నిందితుడు

### అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ కళ్యాణ్ కుమార్

**గద్వాల, మే 13, ప్రభాతవార్త:** గద్వాల వ్యవసాయ మార్కెటింగ్ సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న బషీర్ ను తనిఖీ చేయగా 680 గ్రాములు గంజాయి పట్టుబడినట్లు టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు.వివిధ రాష్ట్రాలకు ఇతను సప్లయ్ చేస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. ఇతని స్వస్థలం జోగులాంబ గద్వాల జిల్లా చింతలపేట కు చెందిన వ్యక్తిగా గుర్తించామని తెలిపారు. ఇతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# పిల్లలమర్రికి మరో ఘనత

- ఈనెల 16న ప్రపంచ సుందరీమణులు రాక
- మహా వృక్షాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారులు
- రెండు గంటల పాటు సందర్శన
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంతం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే13, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పిల్లల మర్రి ఖాతాలో మరో ఘనత చేరనున్నది. హైదరాబాద్‌లో కొనసాగుతున్న ప్రపంచ సుందరీమణుల పోటీదారులు రాష్ట్రంలోని వివిధ పర్యాటన ప్రాంతాల్లో పర్యటించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా రాష్ట్రంలోని పర్యాటన ప్రాంతాలతోపాటు ప్రతిష్ట కూడా దేశ విదేశాల్లో మార్మోగనున్నది. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులోని పిల్లలమర్రి మహావృక్షాన్ని సందర్శించేందుకు అమెరికాకు చెందిన మిస్‌వరల్డ్ పోటీదారులు 16న రానున్నట్లు అధికార యంత్రాంగం తెలిపింది. ఇందులో భాగంగా సుమారు రెండు గంటల పాటు వారంతా ఊడల మర్రితోపాటు మ్యూజియం, ఆలయాన్ని సందర్శించనున్నారు.

**అధికారుల పర్యవేక్షణ**

మిస్ వరల్డ్ కంటిస్టెంట్లు పిల్లలమర్రి పర్యాటక క్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో కలెక్టర్ విజయేంద్ర బోయి, మల్టీ జోన్2 ఐజీ సత్యనారాయణ, డీఐజీ ఎల్ చౌహన్, జిల్లా ఎస్పీ డి జానకి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలోనే సాయంత్రం 5గంటల ప్రాంతంలో పిల్లలమర్రికి చేరుకోనున్న నేపథ్యంలో ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

**కొత్త సొబగులు..**

ఈనెల 16న ప్రపంచ సుందరీమణుల పోటీలలో పాల్గొననున్న పోటీదారులు ప్రముఖ పర్యాటకప్రాంతమైన పిల్లలమర్రిని సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు పిల్లలమర్రి వద్ద తగు ఏర్పాటు చేశారు. సుమారు ఎనిమిది శతాబ్దాల చరిత్ర గల, పిల్లల మర్రి మర్రి వృక్షం,అ క్కడే ఉన్నపురావస్తు మ్యూజియం,మ్యూజియం పక్కనే ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం, పర్యాటక ప్రాంతం వద్ద స్వాగత ఏర్పాట్లు, సౌండ్ అండ్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. పటిష్ట భద్రత, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర ఏర్పాట్ల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. చుట్టూ పక్కల ప్రాంతం అంతా గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేశారు. చెట్లకు, వాటికి సపోర్ట్‌గా ఉన్న స్తంభాలకు, విగ్రహాలకు రంగులు అద్దారు. పురాతల విగ్రహాలకు సంబంధించి వాటి వివరణతో కూడిన సమాచారంతో కూడిన బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. పిల్లలమర్రి ప్రత్యేకత అక్కడి విగ్రహాల ప్రాశస్త్యం గురించి వారికి వివరించనున్నారు.

**జీవం పోసుకున్న మహావృక్షం**

సుమారు 700ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పిల్లలమర్రి ప్రతికూల పరిస్థితులను తట్టుకుని మళ్లీ జీవం పోసుకున్నది. ఆరేళ్లగా తీసుకుంటున్న చర్యలతో ఈ చెట్టు మళ్లీ ప్రాణం పోసుకుని సందర్శకులకు స్వాగతం పలుకుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే పిల్లలమర్రి ఉన్నది. ఈ మర్రిచెట్టు ఎప్పుడు పుట్టిందనే విషయంపై నేటికీ కచ్చితమైన సమాచారం లేదు.



- మిగతా4లో..

**మూడంచెల భద్రత..**



ప్రపంచ సుందరీమణుల రాక సందర్భంగా పోలీసు శాఖ మూడంచెల భద్రతను ఏర్పాటు చేసింది. వారి సందర్శనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. సుమారు వెయ్యిమంది పోలీసులతో పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నాం. ఐజీ సత్యనారాయణ, డీఐజీ ఎల్ఎస్ చౌహాన్‌తో కలిసి ఇప్పటికే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాం. హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వరకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.

– జానకీ ధరావత్,ఎస్పీ, మహబూబ్‌నగర్

# ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలి

### మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం

### 16న ప్రపంచ సుందరీమణుల

### పిల్లలమర్రి పర్యటనకు సంబంధించి సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13 ప్రభాతవార్త:** ఈ నెల 16న ప్రపంచ సుందరీమణులపోటీలలో పాల్గొననున్న పోటీదారులు ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పిల్లలమర్రి సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి ఎస్పీ డి.జానకితో కలిసి కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో మంగళవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఏర్పాట్లు సమీక్షించారు. పురావస్తు మ్యూజియం, పిల్లలమర్రి వృక్షం, దేవాలయం వద్ద చేయవలసిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రాములు, డిఎస్పి వేంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ఆందోళన ..

### ధాన్యం కొనుగోలులో నిరక్ష్యం తగదు,

### తహసీల్దార్‌ను అడ్డుకున్న రైతులు



వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తహసీల్దార్‌ని అడ్డుకున్న రైతులు

**వీపనగండ్ల మే 13 ప్రభాతవార్త:** వరి ధాన్యం కల్లాలలో ఉన్న మహిళా సమాఖ్య కొనుగోలు కేంద్రాల వారు నిరక్ష్యంగా వ్యవహరిస్తూ దాన్యం కొనుగోలు చేయడం లేదు అని వీపనగండ్ల మండల కేంద్రంలో రైతులు రోడ్డెక్కి తాసిల్దార్ వరలక్ష్మిని గెరవ్ చేశారు . మంగళవారం నాడు రైతులు వెంకటరెడ్డి జుర్రు నారాయణ యాదవ్ బాల పేరు మిద్దె శ్రీనివాసులు తదితర రైతులు వరి ధాన్యం కల్లాల్లో పోసి దాదాపు నెలకు కావస్తున్న నర్తనడకన నిదానంగా ధాన్యాన్ని తూకం వేస్తున్నారని వారు ఆవేదన చెందుతూ తహసిల్దార్ను గెలవ చేశారు తక్షణమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు అకస్మాత్తుగా వర్షాలు వచ్చే పరిస్థితులు ఉన్నాయని అవి వస్తే దాన్ని మొత్తం తడిసి ముద్ద అయ్యే పరిస్థితి ఉందని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు అంతేగాక గతంలో మండల కేంద్రంలో తూముకుంట సింగిల్ విండో సొసైటీ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేవారని ప్రస్తుతం మహిళా సంఘాలు ఒక్కరే కాంటాక్ట్ చేయడం వల్ల ధాన్యం కొనుగోలు నిదానంగా జరుగుతుందని సొసైటీ ద్వారా కాంట్రా ఏర్పాటు చేస్తే దాన్యం తొందరగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని వారు అన్నారు గత సంవత్సరం ఇప్పటివరకు దాన్యం కొనుగోలు పూర్తి అయ్యేది అని ఇప్పుడు నత్తనడకన నడవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి రెండవ కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ వరలక్ష్మికి మెమొరండం అందజేశారు దానికి ఆమె స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని రైతులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రాస్తారోకో నిర్వహించారు .

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

- వర్షాలకు ముందే నిర్మాణం పూర్తి చేయాలి
- రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంపై ఎంఎస్ఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన వెబెక్స్ సమావేశంలో మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయినవి ఎన్ని బేస్మెంట్ లెవల్ నిర్మాణం పూర్తి చేశారు, ఎన్ని నిర్మాణంలో ఉన్నవి స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. అప్లికేషన్ లెవెల్‌లో ఉన్నవి క్షణంగా పరిశీలించాలని, రేషన్ కార్డులు లేనివి, ఒక కుటుంబానికి ఒకటి కంటే ఎక్కువ మంజూరు అయిన వాటిని పరిశీలించి తీసివేయాలని, రెండవ విడత అప్లికేషన్లను జిల్లా ఇన్చార్జి మంత్రి అప్రూవ్ చేసిన వాటిని ప్రొసీడింగ్స్ ఇచ్చి మంజూరు చేస్తామని వర్షాకాలం రాకముందే ఇంటి నిర్మాణం చేపట్టేలా చూడాలని గ్రౌండింగ్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. శుక్రవారం వరకు రెడ్ ఫ్లాగ్ ఉన్న అప్లికేషన్లను శుక్రవారం లోపు మళ్ళీ పరిశీలించి అప్రూవల్ కోసం పంపించాలని ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు డబ్బు సమస్యలు ఉంటే అలాంటి వారికి –మిగతా4లో..



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# గిరిజన అభ్యున్నతికి నూతన అడుగు..

### ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ద్వారా ఆదర్శవంతమైన రైతులుగా ఎదగాలి

### అడవిని కాపాడే చెంచులు

### పండ్ల మొక్కలను కాపాడి ఆర్థికంగా ఎదగాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చెంచుల అభివృద్ధికై ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం చేపడుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్‌లు పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మే నెల 18వ తేదీన ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకంనకు సంబంధించిన పనుల ను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లతో కలిసి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖ అధికారులతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ సమీక్ష నిర్వహిస్తూ ఉద్యానవన శాఖ అధికారులతో మాట్లాడుతూ నాణ్యమైన పండ్ల మొక్కలను రైతుల పొలాల్లో నాటాలని దానికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆర్అండ్‌బి అధికారులు హెలిపాడ్, సభాస్థలిని, రహదారిని సిద్ధం చేయాలని, విద్యుత్ అధికారులు ఏలాంటి విద్యుత్ ఆసౌకర్యం రాకుండా చూసుకోవాలని, రెడ్కో అధికారులు వెంట నే సౌరఫలకాలను ఏర్పాటు చేసి బోరు పంపులను ఏర్పాటు చేయాలని మే 15 తారీకు లోపు సంబంధిత శాఖల పనులన్నింటీని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ గ్రామస్తులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెంచుల అభివృద్ధికై ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని, అందులో భాగంగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం రూ.12,600 కోట్ల రూపాయలతో 6 లక్షల ఎకరాలలో 2.10 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చనున్నట్లు వివరించారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రథమంగా మాచారం గ్రామంలో ప్రారంభించనున్నట్లు, గ్రామంలోని 50 ఎకరాలలో 27మంది చెంచు రైతులకు ప్రభుత్వమే బోరు వేయించి, సౌర పంపు సెట్ ఏర్పాటు చేసి పండ్ల మొక్కలను నాటి రైతులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా భూగర్భ జల శాఖ అధికారులు సర్వే చేసి సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్వించడం జరిగిందని, అన్నిటిలోనూ పుష్కలంగా నీరు లభించిందని సెక్రెటరీ ఆనందం వ్యక్తం చేసినారు. రైతులు ఆదాయం ఇచ్చే పంటలతో పాటు అంతర్గతంగా కూడా ఆరు తడి పంటలు కూడా వేసుకోవచ్చని తెలిపారు. పండ్ల మొక్కలు నాటిన తర్వాత అంతర పంటలుగా వేరుశనగ, శనగ, ప్రత్తి, పెబ్బర్లు, మిర్చి లాంటి పంటలు సాగు చేసుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా గ్రామ చెంచు ప్రజలు ఆనందంతో అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ చెంచు ప్రజలు తమ సమస్యలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు తెలియజేశారు. పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, రైతులను వివిధ రకాల పండ్ల తోటలు పెంచే ప్రాంతాలకు తీసుకెళ్లి శిక్షణ ఇప్పించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ గిరిజన రైతుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని, ఆర్ఎఫ్ఓఆర్ పత్రాలు ఉన్న పోడు భూములపై సాగు చేస్తున్న గిరిజన రైతులకు నీటి సదుపాయం కల్పించేందుకు బోరు బావులు తవ్వించి, సౌర విద్యుత్ ఆధారిత పంపు సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం పేరుతో పైలెట్ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి మే నెల 18వ ప్రారంభించనున్నారు. ఈ పథకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల భూముల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేసేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా గిరిజన రైతులకు నీటి సదుపాయంతో పాటు, స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ వివరించారు. అంతకు ముందు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ మాచారం గ్రామంలో చెంచు రైతుల భూములలో కొనసాగుతున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ఏర్పాట్లను, బోరు బావులను, సభా వేదిక, హెలిపాడ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఉద్యానవన శాఖ జేడీ బాబు, డీడీ వెంకటేశం, డీటీడీఓ అధికారి ఫిరంగి, డిఆర్‌డిఓ పిడి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్ రావు, భూగర్భ జల శాఖ ఏడీ దివ్య జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిణీ హేమలత, ఆర్అండ్‌బి అధికారులు జలంధర్, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్, రెడ్కో, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్

## నిర్మాణాలను వెంటనే పూర్తి చేయండి

**పిసిసి ఉపాధ్యక్షులు, టిజిఎంఎఫ్‌సి చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్**

**బోయపల్లి పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ భవన నిర్మాణ పనుల పరిశీలన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బోయపల్లి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న టిఎంఆర్ఇఐఎస్ (మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ) భవనాలను పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అధికారులతో కలిసి భవనంలోని అన్ని గదులను పరిశీలించారు. అధికారులతో చర్చించారు. నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని పెండింగ్ బిల్లులకు సంబంధించి చెల్లిస్తామని తెలిపారు, త్వరలోనే విద్యార్థులకు ఈ భవనాలను అందుబాటులో తేవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన విద్య మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ చాంద్ పాషా , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శంకరచారి, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కొత్వాల్

## పేదోడి వైద్యానికి అండగా సీఎంఆర్ ఎఫ్ చెక్కులు

**నవాబుపేట, మే 13 ప్రభాతవార్త :** మంగళవారం మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. నవాబు పేట్ మండల కేంద్రానికి చెందిన ధ్యావని నీలకంత, మ్యాదరి రాఘవేంద్ర, కారుకొండ నవీన్ ,రామ్‌సింగ్ తండా కేతవత్ ప్రకాష్ అందరికీ ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి డిసిసి మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పేదోళ్లకు బాసటగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవింద్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంక వెంకటయ్య కోట్ల రాజే ష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి బంక ఆంజనేయులు మరికంటి నరసింహులు అంబాదా సు, పుట్టి శ్రీనివాస్ కేతావత్ భాస్కర్ దేవని ఆనంద్, మణికంఠ, తుమ్మల గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే చర్యలు

**బిజినపల్లి,మే 13 ప్రభాతవార్త :** బహిరంగ ప్రదేశాల్లో చెత్త, ఇతర వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తప్పవని మండల పంచాయతీ ఇన్చార్జ్ అధికారి పాత్లావత్ మహేష్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పలు దుకాణాలను, ఫుడ్ స్టాళ్లను, హోటళ్లను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను, రెస్టారెంట్లను మంగళవారం గ్రామపంచాయతీ శానిటేషన్ అధికారులు విస్తృత తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా టీ గ్లాసులు, ప్లేట్లు, కూరగాయలు, కుళ్లిపోయిన మాంసం, వాటి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో, రోడ్డు పక్కన, కాలువల్లో వేయకూడదని సూచించారు. గ్రామపంచాయతీ చెత్త సేకరించే వాహనాలలో మాత్రమే చెత్తను వెయ్యాలని అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాల యజమానులపై పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో దుకాణదారులకు కేటాయించిన వారు కాకుండా ఇతరులకు కేటాయించి అపరిశుభ్రతకు కార్యకలవుతున్నారని ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేశారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ శానిటేషన్ అధికారులు శ్రీశైలం, జశ్వంత్, రవి పాల్గొన్నారు.



నోటీసులు అందిస్తున్న పంచాయతీ సిబ్బంది

## విద్యాబోధనలో సాంకేతిక పరిజ్ఞానం

**బిజినపల్లి, మే 13 ప్రభాతవార్త:** సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఈ రఘునందన్ శర్మ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంగ్లీష్ బోధన ఉపాధ్యాయులకు రెండో విడతలుగా,ఉర్దూమీడియం ఎస్జీటీ ఉపాధ్యాయులకు వృత్యాంతర ఐదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు. మొదటి విడత శిక్షణ 13 నుంచి 17వ తేదీ వరకు వివిధ అంశాలపై శిక్షణ కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ తరగతులకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరు కావాలని కోరారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కాంటెంట్ ఎనిచ్మెంట్,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ,లైఫ్‌స్కిల్లింగ్, అవుట్‌కమ్స్ తదితర విషయాలపై సమగ్ర శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. శిక్షణ తరగతులను అకాడమిక్ మానిటరింగ్‌అధికారి షర్ఫుద్దీన్ పర్యవేక్షించారు. శిక్షణ తరగతుల్లో డిఆర్పీలు సురేందర్, రాములు, శ్రీను, నరసింహ,సీఆర్పీలు మల్లేష్,శేఖర్,సాంబశివుడు,మురళి,బాలయ్య,తిరుపతి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంఈఓ

## కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా విజేందర్‌రెడ్డి


**ఉప్పునుంతల, మే 13 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఉప్పునుంతల మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డిలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నియామకం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. దాసర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గంగుల విజయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇమామ్‌గౌడ్, ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, గంగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుందేటి దేవేందర్, బోదనపల్లి నరసింహారెడ్డి, సహయ కార్యదర్శిగా ఎండి ఉస్మాన్, కోశాధికారిగా బోధన పల్లి విజయ్‌రెడ్డి, గౌరవ సభ్యులు ఎల్లి కంటి చిన్నయ్య, కుందేటి లక్ష్మయ్య, మట్ట తిరుపతయ్య గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణా నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దాసర్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నియామకం

## ముగిసిన ఇంటర్వ్యూలు

**ఉప్పునుంతల, మే 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ,యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం కోసం మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్‌లకు దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 7 నుంచి ప్రారంభమైన ఇంటర్వ్యూలు విజయవంతంగా ముగిశాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిడిఓ మోహన్ లాల్, మండల పంచాయతీ అధికారి నారాయణ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం సమావేశపు ఈనెల 7న మైనార్టీలకు ,8న ఎస్టి లకు,12 బిసిలకు,13 న ఎస్సీలకు వివిధ బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో మైనార్టీ కార్పొరేషన్ కు 46 మంది దరఖాస్తులు చేసుకోగా 46 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అదే విధంగా ఎస్టీ కార్పొరేషన్‌కు 211 మంది దరఖాస్తులు చేసుకోగా 211 మంది ఇంటర్వ్యూలకు హాజరైయ్యారు. సోమవారం బిసి కార్పొరేషన్‌కు దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులు 732 మందికి 487 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపిడిఓ మోహన్ లాల్ వివరించారు. ముగింపు రోజైన మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ కు496 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపారు.



ఇంటర్వ్యూ లకు హాజరైన లబ్ధిదారులు

# చదువుతో పాటు కళలు కీలకమే

**విద్యార్థుల నైపుణ్యం పెంపొందించేందుకే శిక్షణ తరగతులు**

**ఉప్పునుంతల, మే 13 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు వివిధ కళలో రాణించేందుకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 5 నుంచి ప్రారంభమైన శిక్షణా తరగతులు ఉదయం 8 గం.ల నుంచి 11 గం.ల వరకు బేసిక్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, గేమ్స్ తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులు ఎంతో దోహదపడతాయని, ప్రతి విద్యార్థి సమయం వృధా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న వేసవికాలం శిక్షణ తరగతులకు విద్యార్థులు హాజరై నైపుణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ వేసవి కాలం శిక్షణ తరగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ శిబిరంలో ఆ పాఠశాల హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి తో పాటు వాలంటీర్లు మోనిక, రాధ,అశ్విని, రవి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో విద్యార్థులకు యోగా



స్పోకెన్ ఇంగ్లీష్ అవగాహన కల్పిస్తున్న విద్యా వాలంటీర్



వేసవికాలం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు పండ్లు అందజేస్తున్న ఆ పాఠశాల హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి

## సమ్మె జయప్రదం చేయాలంటూ ఎంపీడీవోకు వినతి

**ఆత్మకూర్ మే,13 ప్రభాతవార్త:** ఈనెల 20న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీపాదకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చీరలు చేపట్టాలని అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కనీసం వేతనం రోజుకు 600 రూపాయలు చెల్లించాలని తగ్గించిన పని దినాలను తక్షణమే పెంచేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు 22 జరగనున్న దేశవాధిత సార్వత్రిక సమ్మెలో కార్మిక సంఘాలు కలిసి జయప్రదం చేయాలని తద్వారా కార్మిక హక్కుల సాధన కోసం వివేతన పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటన్న కురుమన్న వెంకటేష్ తదితరులతోపాటుగా పలువురు పాల్గొన్నారు. అంతకుముందుగా ఈనెల20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ అఖిలపక్షకార్మిక సంఘాలఆధ్వర్యంలో ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ హత్య గృహంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఏఐటియుసి మరియు సిఐటియు తదితర కార్మిక సంఘాలతో పాటుగా అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ ఎంపీడీవో కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## ప్రభావవంతమైన విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయుల బోధనలే కీలకం

**తెలకపల్లి,మే 13 ప్రభాతవార్త:** ప్రభావవంతమైన విద్యావ్యవస్థ దాని అమలుకు అత్యంత ప్రభావవంతమైన మూలస్తంభం ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు సరైన నైపుణ్యాలు, వనరులతో సన్నద్ధమైనప్పుడే, తరగతి గది వాతావరణాన్ని సరిగ్గా ఏర్పాటు చేయడమే కాకుండా, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిరంతరం బోధన పద్ధతులు కొనసాగుతాయని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గణిత ఉపాధ్యాయులకు ప్రారంభమైన మొదటి విడత ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను సందర్శించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు, మెళకువలను అందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 13 నుండి నుంచి ఈ నెల 31 వరకు జరుగుతాయని తెలిపారు. శిక్షణా తరగతులు నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో విద్యార్థులు చర్చించి, అమలు చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల గణిత సామర్థ్యాల పెంపుపై గణిత సబ్జెక్ట్‌పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. అనంతరం వారు పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి కార్యక్రమాల పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య, శిక్షణా కేంద్రం ఇంఛార్జి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, జిల్లా స్థాయి శిక్షణను అందించే ఆర్పిలు శ్రీకాంత్, శ్రీనివాసులు, హరికృష్ణ ప్రసాద్, జంగయ్య గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ రమేష్‌కుమార్

## సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి : మక్తల్ ఎమ్మెల్యే

**మక్తల్, మే 13 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న నిరుపేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలోని తన నివాసంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయంకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మక్తల్ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా కూడా అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న నిరుపేదలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటే వీలైనంత త్వరగా ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అమరచింత పట్టణానికి చెందిన వెంకటేశ్వరికి రూ.17,500/, మక్తల్ మండలం సామన్ పల్లికి చెందిన అనిల్‌కు రూ. 18,500, చిన్న గోప్లాపూర్‌కు చెందిన కొండారెడ్డికి రూ.16 వేల ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, నాయకులు కావలి శ్రీనివాస్, ఓబులేష్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## కార్మిక సమ్మె,గ్రామీణ హర్తాల్‌ను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి**

**ఉట్కూరు మే 12 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల కేంద్ర పరిధిలోని నిడుగుర్తి గ్రామంలోని ఉపాధి కేంద్రాలను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నెల 20న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ హర్తాల్ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రచార కార్యక్రమంలో భాగంగా సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జి. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను తీసుకొచ్చి పని గంటల నుంచి కనీస వేతనాల్ని అమలు చేయకుండా కార్మిక సంఘాల ఏర్పాటును ఆటంకపరుస్తూ చేసినటువంటి లేబర్ కోడ్లను రద్దు చేయాలని వ్యవసాయ రంగంలో రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టం చేయాలని రుణ విముక్తి చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేయాలని,200 రోజులు పని కల్పించి 600 కూలీ ఇవ్వాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని,విద్యా, వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శంకర్, సిపిఎం గ్రామ నాయకులు అంజప్ప తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## మక్తల్ బస్ స్టాండ్‌లో రూ. 3.5 లక్షల దొంగతనం

**మక్తల్ టౌన్, మే 13 ప్రభాతవార్త:** మక్తల్ బస్టాండ్ ప్రయాణ ప్రాంగ ణంలో మహిళ డబ్బులు తీసుకొని రాయచూరు బస్సు ఎక్కి వెళ్తుండగా బ్యాగులో ఉన్న రూజ 3.5 లక్షల డబ్బులు చోరీకి గురయ్యాయి. ఆ మహిళ తిరిగి మక్తల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఉప్పరి మహేశ్వరి ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎవరు తీసుకున్నారనేది పోలీసులు సీసీ ఫుటేజీలు చూసి పోలీసులు ఆరా తీస్తున్నారు. తన చెల్లికి అవసర నిమిత్తం ఉప్పరి మహేశ్వరి డబ్బులు తీసుకొని వెళుతుండగా ఈ దొంగతనం జరిగింది. రాయచూరు బస్సులో ప్రయాణికులు అత్యధిక సంఖ్యలో ఉండడం వలన ఎవరు తీసుకున్నారని విషయం అంతగా తెలియరాలేదని ఎవరిని గుర్తుపట్టలేకపోతున్నానని మహేశ్వరి మొరపెట్టుకుంది.



నగదు పోగొట్టుకున్న మహిళ

## వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్‌కు నివాళి

**రాజాపూర్, మే 13 ప్రభాతవార్త :** సరిహద్దుల్లో దేశ మాత కోసం పోరాడుతూ వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన మురళీనాయక్‌కు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. రాజాపూర్ మండలం ఖానాపూర్ సేవ్య నాయక్ తాండలో జవాన్ మురళి నాయక్ జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రువు మూకలతో పోరాడి వీర మరణం పొందాడని లంబాడీల ఐక్యవేదిక మండల నాయకులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం యువకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.



కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్,మే 13,ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం భూత్పూర్ మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని అన్నాసాగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త మ్యాథరి ఖాదరమ్మ కూతురు వివాహ ప్రతాన కార్యక్రమానికి,ఇదే గ్రామంలో వాటర్‌మెన్ మహిబు కూతురు పుష్ప–నర్సింహుల వివాహ కార్యక్రమానికి ఆల హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా భూత్పూర్ మున్సిపాలిటీ మూడో వార్డు గోప్లాపూర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ ఎంపీటీసీ మేకల సత్యనారాయణ కుమారుడైన మేకల రాఘవేందర్ వివాహం బుధవారం అన్నపూర్ణ గార్డెన్‌లో జరుగనున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గోప్లాపూర్‌లోని మేకల సత్యనారాయణ ఇంటికి వెళ్లి నూతన పెళ్లి కుమారుడిని అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు.

**శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే**



భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మాజీఎమ్మెల్యే ఆల వ్యక్తిగతకార్యదర్శి రాజుగౌడ్‌మామ శేఖర్‌గౌడ్ మంగళవారం ఉదయం తన స్వగ్రామం భూత్పూర్ మండలం మద్దిగట్లలో మృతిచెందగా,విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల మద్దిగట్లకు చేరుకుని రాజుగౌడ్ మామ శేఖర్‌గౌడ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. శేఖర్‌గౌడ్ కుటుంటసభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ భూత్పూర్ మండలఅధ్యక్షుడు,మాజీమున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌ డ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,రాము రాథోడ్ ఇతర నాయకులు ఉన్నారు.

## ఘనంగా రథోత్సవం



రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు

**వెల్దండ,మే13 ప్రభాతవార్త:** మండలంలోని భైరాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం లక్ష్మి నరసింహస్వామి రథోత్సవాన్ని గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రథోత్సవాన్ని లాగి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచు యాదయ్య, ఉపసర్పంచ్ రమేష్ గౌడ్, రవీందర్‌రెడ్డి, రాజుయాదవ్, తలారి నరసింహ, జంగయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**ఉప్పునుంతల, మే 13 ప్రభాతవార్త :** ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు కోరారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల,కంసానిపల్లిలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు, మండల నాయకులు కేసముల సైదులు, రమేష్, సుల్తాన్, వెంకటయ్య,దాసు,నీరంజన్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ఇంటర్వ్యూలు...





ఇంటర్వ్యూలకు హజరైన లబ్ధిదారులు

**వెల్దండ, మే 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస లబ్ధిదారుల ఎంపికను మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ దేవేందర్ పవర్‌తో పాటు ఇతర బ్యాంకు మేనేజర్లు పాల్గొని చెర్కూర్, పెద్దాపూర్, కుప్పగండ్ల, కేస్లీ తండా, మర్రి గుంత తండా, శంకర్ కొండ తండా, చౌదర్‌పల్లి, నారాయణపూర్ తండా, పలుగు తండా, రాఘాయిపల్లి, గానుగట్టు తండా, బర్కత్‌పల్లి, చెదురుపల్లి, బోల్లంపల్లి, బండోనిపల్లి, ఉబ్బల గట్టు తాండ గ్రామాల లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు. మండలంలోని మిగిలిపోయిన గ్రామాల లబ్ధిదారుల ఎంపికను మరో రెండు రోజులు ఇంటర్వ్యూ నిర్వహించనున్నామని అన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

### - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



రహదారుల విస్తరణపై సమీక్షలో సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్ మే 13 ప్రభాతవార్త:** జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్‌గల్, కొత్తకోట, పెబ్బేరు రహదారుల విస్తరణపై సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు తరలించాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మే 13 ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని త్వరగా వరి కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్‌తన ఛాంబర్‌లో వరికొనుగోలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల వరికొనుగోలు కేంద్రాలకు వచ్చినధాన్యాన్ని తూకాలు చేసివెంటనే పంపాలని సూచించారు.సన్నరకంతో పాటు దొడ్డు రకంవడ్లు తూకాలు చేసినవెంటనే గోదాములకు పంపాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ రెవెన్యూవెంకటేశ్వర్లు, సివిల్‌సప్లై అధికారి విశ్వనాథ్, డిఆర్‌డిఏ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, డిఎం రమేష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



ఇటిక్యాలలో రైతుల నుండి భూ సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో శ్రీనివాసరావు

**ఇటిక్యాల, మే 13 ప్రభాతవార్త :** ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆర్డీవో శ్రీనివాసరావు అన్నారు. రెవెన్యూ సరస్సులలో భాగంగా ఇటిక్యాల మండలం పైలట్ ప్రాజెక్టు ఎంపిక కావడంతో మంగళవారం 7వ రోజు ఇటిక్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సదస్సు తహసిల్దార్ వీరభద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సదస్సుకు ఆర్డిఓ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూగత ప్రభుత్వ ధరణిలో భూ సమస్యల వల్ల రైతుల ఇబ్బందులు పడ్డారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో భరణి స్థానంలో భూభారతి చట్టం అమలు చేస్తున్నారని పైలెట్ ప్రాజెక్టు కావడం వల్ల రెవెన్యూ సదస్సులు గ్రామాలలో ఏర్పాటుచేసి అధికారులు అందరూ గ్రామాలలోకి వచ్చి రైతుల నుండి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు తీసుకుంటున్నారని కొన్నింటికి ఉచితంగానే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని వీటికి మీ సేవలో చెల్లించే డబ్బులు రైతులకు అదా అవుతాయని రైతులకు వివరించారు. రైతులు ఇచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి విచారించి ఈనెలాఖరు నాటికిభూ సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరిస్తుందన్నారు. కిందిస్థాయి అధికారులు తప్పు చేస్తే కలెక్టర్ వరకు అప్పీల్ కూడా వేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఇటిక్యాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వివిధ భూ సమస్యల పరిష్కారం కోసం 43 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించినట్లు తాహ సిల్దార్ వీరభద్రప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహ సిల్దారులు వీరభద్రప్ప. నరేష్. డిప్యూటీ తహసిల్దార్ నందిని. సీనియర్ అసిస్టెంట్లు మనోహర్. నరేష్. ఆర్ఐలు మదన్ మోహన్, గురు రాజా, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రవీణకు ఎస్ఎఫ్ఐ నాయకుల సన్మానం



డా. ప్రవీణను సన్మానిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**మహబూబ్‌నగర్, మే13 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ నూతన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషనర్‌గా డా. ప్రవీణ్ నియామకమైన సందర్భంగా ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ బృందం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, రాజేశ్‌యాదవ్ మాట్లాడుతూ యూనివర్సిటీ సిఓఈగా విద్యార్థులకు పరీక్షలు, ప్రాక్టికల్ ల్యాబ్స్ విద్యార్థులకు సకాలంలో నిర్వహించేలా చూడాలని అదేవిధంగా వాయిదా పడుతూ వస్తున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని ఆలస్యమైతే దేశవ్యాప్తంగా జరిగే సెంటర్ యూనివర్సిటీ పీజీ ప్రవేశాల సీట్లను కోల్పోయే ప్రమాదం ఉందని దానితోపాటు ప్రభుత్వ బీఈడీ కళాశాలలో మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను జాప్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని, వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యులత, స్వప్న, విజయ, మచెందర్, బగ్గప్ప, ప్రశాంత్, రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ నేతల ధర్నా

**పెబ్బేరు, మే13 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో టిఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక సుభాష్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంట పాటు రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టి మోసం చేసిన ప్రభుత్వం ఏ ప్రభుత్వం కూడా ఇంతవరకు నిలబడలేదని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవుతుందని టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రైతులు కాంటల దగ్గర కుప్పలు పోసి నెల రోజులవుతున్నా ఇప్పటికీ కాంటా చేయక పోవడం చాలా విడ్డూరంగా ఉందని ఏమని అడిగితే లారీలు లేవు, గన్ని బ్యాగులు లేవు, హమాలీలు లేరని కుంటి సాకులు చెబుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని కాంటా చేసి గాలి,వానలకు రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వనం రాములు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రె స్వామి, నాయకులు చిన్న ఎల్లారెడ్డి, మేకల ఎల్లయ్య, పద్మా వేణు, పార్వతమ్మ, శ్రీరంగాపూర్ సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,సత్యారెడ్డి, వడ్డే రమేష్, పాతపల్లి గోవిందు, మాజీ సర్పంచ్ గోవిందు, జూదం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సుభాష్ చౌరస్తాలో రైతుల కోసం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## రీసైక్లింగ్ ఫ్యాక్టరీతో కాలుష్యం

■ ఫ్యాక్టరీ చుట్టు ప్రక్కల దుర్వాసన వెధజల్లుతోందని పలువురు రైతుల ఆవేదన

**భూత్పూర్,మే 13,ప్రభాతవార్త:** పాడైన,ఉపయోగానికి రాని బ్యాటరీల ఆయిల్ కెమికల్ యాసిడ్ లిక్విడ్‌తో పాటు బాటరీ పార్ట్స్‌ను విడదీసి లిక్విడ్ యాసిడ్‌ను రీసైక్లింగ్ చేసి ఇతర ప్రదేశాలకు సరఫరా చేసే యాష్ రిసోర్స్ స్ రీసైక్లింగ్ లిమిటెడ్ కంపెని(ఫ్యాక్టరీ) వల్ల విడుదలయ్యే వ్యర్థపు యాసిడ్ లిక్విడ్ దుర్గంధాన్ని వెదజల్లుతూ చుట్టుప్రక్కలకు కాలుష్యాన్ని కలుగజేస్తోందని రైతులు,పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కంపెనీ గత కొన్నేళ్లుగా నడుస్తున్నా,ఈ మధ్య కాలంలో కంపెనీ నుంచి విడుదలయ్యే వ్యర్థాలు,లిక్విడ్ యాసిడ్ వర్షాకాలంలో బయటకు ప్రవహిస్తూ పంటపొలాల్ని నాశనం చేస్తున్నాయని



రీసైక్లింగ్‌తో ఉత్పన్నమైన వ్యర్థపు యాసిడ్ లిక్విడ్



పాడైన బ్యాటరీల రీసైక్లింగ్ స్పేర్‌లు

పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాడైన బ్యాటరీలలో నిర్లిప్తమైన యాసిడ్,లిక్విడ్‌లతో విడుదలయ్యే యాసిడ్ వల్ల ఈ ప్రాంతం చుట్టుపక్కల దుర్గంధాలు వెదజల్లుతూ వాతావరణకాలుష్యంతో పాటు భూకాలుష్యాన్ని కలుగజేస్తున్నా యని పలువురు రైతులువాపోతున్నారు.కంపెనీ నుంచి విడుదలయ్యే వ్యర్థపు బ్యాటరీ యాసిడ్ వానా కాలంలో కంపెనీ బయటకు ప్రవహిస్తు తమసారవంతమైన పంటపొలాల్ని పంటలకు ప్రతికూలంగా మారుస్తున్నాయనిపలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు తమ పంటల్ని, భూసారాన్ని హరిస్తున్న ఈ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాలని, కంపెనీ నుంచివిడుదలయ్యేయాసిడ్ వ్యర్థాలుపంటపొలాల్లోకి రాకుండా, దుర్గంధం వెల్లజల్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఇక్కడి రైతులు,బాటసారులు,పాదచారులు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

### రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిలువలను దిగుమతి చేసుకోవడంలో జాప్యం వద్దు : అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

**గద్వాల, మే13,ప్రభాతవార్త:** రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అధికా రులను ఆదేశించారు. గద్వాల మండలం కొత్తపల్లి, రేకులపల్లి గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు తక్షణమే మిల్లుల వద్దఅన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని అధికా రులకు సూచించారు.ఈ సందర్భంగాకొనుగోలు కేంద్రాలకు రైతు లు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలు కరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు సహకరిస్తున్నారా,సదుపాయాలు అందుబాటులో ఉన్నా యా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ

అందుబాటులో ఉన్నగోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసి పోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సేకరించిన ధాన్యంను మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, డిప్యూటీ తహశీల్దార్ అజిత్ కుమార్,

## ఉపాధి హామీ చట్టంపై అందరికి అవగాహన కలిగి ఉండాలి

### డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య

**శ్రీరంగాపూర్, మే13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండలం నగరాల సెంటర్ 1లో ఉపాధి హామీ పథకం కార్మికుల చట్టాల గురించి వివరిస్తున్న డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య వేసవి తాకిడి అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా టెంటు, ఓఆర్ఎస్ ఫస్ట్ ఎయిడ్ కిట్టు, అందుబాటులో ఉండాలని తెలియజేశారు.గ్రామంలో కల్తీసారా, కళ్ళులాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గుట్కా, గంజాయి, కొక్కైన్, హెరాన్ తదితర మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. నిరుపేదలు, మహిళలు, చిన్నపిల్లలు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయవాదిని నియమించుకునే అవకాశం ఉందని తెలియజేశారు. న్యాయ సహాయంను పొందుటకు టోల్



డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య

ఫ్రీ నెంబర్ 15100కు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జి.వెంకటస్వామి, శ్రీరంగాపూర్ ఏఎస్ఐ మన్యపు రెడ్డి వారి సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, బంకల రవి, దయాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, నవనీత్ కుమార్, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులందరూ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘని

**వనపర్తి టౌన్, మే 13 ప్రభాతవార్త:** విద్యార్థులందరూ యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘని పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిజనవాడలో ఈ నెల 5వ తేదీ నుండి నిర్వహిస్తున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌ను మంగళవారం వనపర్తి జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తయారు చేసిన ఫ్లవర్ బొకేలు,కుట్టుపని, విద్యార్థులు తయారు చేసిన ఇతర వస్తువులను సందర్శించి విద్యార్థులను అభినందించారు. అదే విధంగా సమ్మర్ క్యాంపులో నిర్వహిస్తున్న ఇతర కార్యక్రమాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘనిమాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిజనవాడలో సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని మే 5 నుండి మే 19




సమ్మర్ క్యాంపులో విద్యారులను అభినందిస్తున్న జిల్లా విద్యాధికారి

వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమ్మర్ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు వాకిట రవికుమార్, రంగన్న, క్రాఫ్ట్ విజయలక్ష్మి, ఆర్ట్ తులసి, సిఆర్పి షబానా, బేసిక్ మాథ్స్ రాఘవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి మరియు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా జిల్లెల రాములు ఎంపిక

**కల్వకుర్తి, మే13 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములును ప్రభుత్వం నాగం కర్నూల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి మరియు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా జిల్లెల్ల రాములు ప్రభుత్వం తనపై నమ్మకం ఉంచి తన నియామకానికి సహకరించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి హైదరాబాదులో వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ, ఎస్టీలకు తగు న్యాయం చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టను పెంచేందుకు తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని జిల్లా ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ




జిల్లెల్ల రాములును అభినందిస్తున్న ఎమ్మెల్యే

సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ, మాజీకౌన్సిలర్స్ గోరటి శ్రీనివాసులు, చిన్న రాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షానవాజ్, మాజీ సర్పంచ్‌లు దామోదర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్, హరిశ్వర్‌రెడ్డి, రవిగౌడ్, కురమిద్ద రవి, భాస్కర్,చంద్రకాంత్,వెంకటేష్, సురేష్,పరుశరామ్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**తెలకపల్లి, మే13 ప్రభాతవార్త:** పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భాజాపా మండల ఇన్చార్జ్ నరేష్ చారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని యోగ భవనంలో బిజెపి మండల పార్టీ సమావేశానికి హాజరై అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బుత్ అధ్యక్షులు, మండల నాయకులు జిల్లా నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలో వారికి వివరించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు చిన్నారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల



నూతన అధ్యక్షుని సన్మానిస్తున్న మండల ఇంఛార్జ్ నరేష్ చారి

మాజీ అధ్యక్షులు నరేంద్ర చారి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవి కుమార్ రెడ్డి, కృష్ణయ్య, పరశురాం, రాజు, వెంకటేష్, శ్రీను, భాషమోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

**వనపర్తి క్రైమ్, మే 13 ప్రభాతవార్త :** ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య, మరొకసారి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగించారు. రూ.2,500 (రెండు వేల ఐదు వందలు) రూపాయల లేటు ఫీజు ఈనెల 14, వరకు సంబంధిత కళాశాలలలో చెల్లించవచ్చని, ఇప్పటి వరకు పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## 18న అండర్ 9,11 జిల్లా చెస్ పోటీలు




సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

**వనపర్తి క్రైమ్, మే13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే నెల 18న అండర్ 9, 11, బాల బాలికలకు చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వనపర్తి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్విస్ లీగ్ పద్ధతిలో ఈ చెస్ పోటీలు ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు జరుగుతాయని తెలిపారు. అలాగే ఇందులో మొదటి,రెండవ,స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయిలోఆడేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.అవకాశాన్ని వనపర్తి,గద్వాలజిల్లాల బాలబాలికలు వినియోగించుకోవాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఎం.వేణుగోపాల్, కోశాధికారి టి.కృష్ణయ్య పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



మహిళలకు కుట్టు మిషన్ అందజేస్తున్న దృశ్యం

**పెబ్బేరు, మే 13 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కుట్టు మిషన్లు ముస్లిం మహిళలకకు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహనాయుడు, నాయకులు రామ లక్ష్మణ్, మండగిరి రాముడు, సర్దార్, అబ్దుల్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.


## ఫామ్ ఆయిల్ తోటలతో రైతులకు అధిక లాభాలు



పామాయిల్ తోటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి టౌన్, మే13 ప్రభాతవార్త :** పామాయిల్ తోట సాగుల వల్ల రైతులు అధిక లాభాలు అర్జించవచ్చని మాజీ మంత్రి పేర్కొన్నారు. వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పర్యటించారు. అచ్యుతాపురం గ్రామములో బోయిని వాసు 4 ఎకరాలతో సాగు చేస్తున్న ఫామ్ ఆయిల్ తోటను మాజీ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం నా హయాంలో ఫామ్ ఆయిల్ తోటలు పట్ల రైతులకు అవగాహన కల్పించి సాగు దిశగా ప్రోత్సహించామని అన్నారు. ఫామ్ ఆయిల్ తోటల వల్ల రైతులు దీర్ఘకాల ఆదాయం పొందుతూ అదేవిధంగా అంతర్గత పంటల వేసుకొని జీవనోపాధి పొందవచ్చని అన్నారు. మార్కెట్లో ఫామ్ ఆయిల్‌కు మంచి గిరాకీ ఉందని భవిష్యత్తు మొత్తంఫాం ఆయిల్ తోటలది అని అన్నారు. పంట సాగు చేస్తున్న వారికి పలు సూచనలు చేసి అభినందించారు. నిరంజన్‌రెడ్డి వెంట మాజీ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, చిట్యాల రాము, నరసింహ, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మానం



లయన్స్ క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, మే 13 ప్రభాతవార్త:** రాబోవు రోజుల్లో లైన్స్ క్లబ్‌సేవలు మండలం నందు విస్తృతంగా ఏర్పాటు చేయాలని లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు భీమయ్యగౌడ్, రవీందర్‌నాథ్ అన్నారు.మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలో నూతన కార్యవర్గం ఎంపికపై సమావేశం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలో సేవా కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు, సహాయ కార్యక్రమాలు ప్రతి నెలలో ఏర్పాటు చేయాలన్నారు. లైన్స్ క్లబ్ సేవలను మండలం నందు విస్తృతం చేయాలన్నారు. దామరగిద్ద లైన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శీలం బసిరెడ్డి, కార్యదర్శిగా ఎం. అశోక్, కోశాధికారిగా యు.తిప్పన్న, వైస్‌ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మెంబర్ జైపాల్ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు బక్క నర్సప్ప, కన్కిరెడ్డి, యశోవర్ధన్, మధుసూదన్ రెడ్డితో బాటు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష

**గద్వాల, మే 13,ప్రభాతవార్త:** మంగళవారం జరిగిన కామన్ ఎంట్రన్స్ పరీక్ష శాంతంగా జరిగినట్లు నిర్వహణ కోఆర్డినేటర్ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్ష ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించ్చినట్లు ఆయన తెలిపారు. గద్వాల పట్టణంలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని ఆయన తెలిపారు. గద్వాల పట్టణంలోని గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 400 మందికి 381మంది, ఎంఏఎల్ డి డిగ్రీ కళాశాలలో 700 మందికి 665మంది,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 280మందికి 267 మంది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, సుంకులమ్మ నెట్టు పాత బస్ స్టేషన్ వద్ద గల సెంటర్ లో400 మందికి 389 మంది మొత్తం 1780 మందికి 1702 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

**పేరు మార్చబడినది**

గళ ఆనంద్, తండ్రి గళ వెంకటరెడ్డి, ఆర్/ఓ ఇం.నం. 315, మార్లబీడు గ్రామం, ధరూర్ మండలం, జోగులాంబ గద్వాలజిల్లా,తెలంగాణ.నా పేరు మార్చుకున్నాను. గళ ఆనంద్ (పాతపేరు) నుంచి గళ ఆనంద్ రెడ్డి (కొత్త పేరు)

## విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

◆ ఎస్పీ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

◆ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



ఎస్పీ రావుల గిరిధర్ (ఫైల్)

**వనపర్తి క్రైమ్, మే13 ప్రభాతవార్త:** తమ వ్యక్తిగతమైన కారణాల వల్ల గాని, కుటుంబ కలహాల వల్లగాని, ఇతరుల చేత బాధించబడినా, మరే కారణాల వల్లగాని బాధితులు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్‌లో గాని, తమకు గాని వచ్చి ఫిర్యాదు చేయాలేగాని విధి నిర్వహణలలో ఉన్న ప్రభుత్వ అధికారుల ముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా వారిపై కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని జిల్లా ఎస్పీ రావులగిరిధర్ తెలియజేసారు. మేనమామ, సోదరుడి నుండి ప్రాణహాని ఉందని, తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని కోరుతూ పోలీసులకు సంబంధం లేని విషయంలో, బెదిరించే నెపంతో జంగాలగుట్టకు చెందిన శిరువాటి శంకర్ తన భార్య ముగ్గరు పిల్లలపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనను జిల్లా పోలీస్ అధికారి ఉదహరిస్తూ పోలీస్ అధికారులకు సంబంధంలేని విషయంలో, జిల్లా పోలీసుకార్యాలయం ముందు న్యూసెన్స్ చేసినం దుకువారిపై కేసు నమోదు చేసినట్లు తెలియ జేసారు. ఇక మీదట ప్రభుత్వ కార్యాలయాల ముందు, ప్రభుత్వ అధికారుల ముందుఇలా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే ఆ సన్నివేశాన్ని వీడియో చిత్రీకరణ చేసి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. ఈ విషయాన్ని గ్రహించి తమ తమ న్యాయపరమైన సమస్యలను, ఫిర్యాదులను ప్రజలు పోలీసువారి వద్దకు నేరుగా వచ్చి న్యాయపరంగా, చట్టపరంగా పరిష్కరించుకోవాలి గాని అధికారులకు, వారి విధులకు ఆటంకం కలిగించవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులను గుర్తించి సీజ్ చేయాలి

నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు : నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మే 13 ప్రభాతవార్త :** నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులను గుర్తించి సీజ్ చేయాలనీ, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో రైతులు నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్రానికి, దేశానికి ముఖ్యమైన ఆధారం వ్యవసాయం అనిఅలాంటి వ్యవసాయం చేసి, ఆరుగాలం కష్టపడే రైతులు నష్టపోకుండా చూడా ల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచినాణ్యమైన విత్తనాలుసరఫరా చేయాలి అని అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పిడి యాక్ట్ తప్పదని హెచ్చరించారు. నారాయణపేట జిల్లా కర్ణాటక రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్‌కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించాలి అనిఎస్పీ గారు అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వ హించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అనిసంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇతర రాష్ట్రాలనుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తం లో విత్తనాలు కొనుగోలు చేసేరైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లేదా వ్యవసాయ శాఖఅధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## నీటి సరఫరాలో ఇబ్బందులు అధిగమించాం..

● లీకేజీలను ఎప్పటికప్పుడు అరికడుతున్నాం

● జడ్చర్ల మున్సిపల్ ఏఈ గాయత్రి వెల్లడి



మున్సిపల్ ఏఈ గాయత్రి

**జడ్చర్ల, మే13 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఏఈ గాయత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె వార్త ప్రతినిధితో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, చైర్ పర్సన్ కోనేటి పుష్పలత సహకారంతో నూతన మోటార్ల బిగింపుతో పాటు పాత మోటార్ల మరమ్మత్తు కూడా చేపట్టామన్నారు. గత పది రోజుల వ్యవధిలో రెండు లీకేజీలు సంభవిస్తే వాటిని అరికట్టామని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా పట్టణంలో 21 ప్రాంతాల్లో డ్రైన్లు సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఎస్టిమేట్స్ తయారు చేయడం జరుగుతుందని వెల్లడించారు. జడ్చర్ల మున్సిపాలిటీకి సంబంధించి 11ఎంఎల్‌డి నీటి సరఫరా డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా సరఫరా కూడా అందుతుందని తెలిపారు. పట్టణంలో ఇప్పటికే వన్ హెచ్ పి మోటార్లు మూడు, 1.5 హెచ్పి మోటార్లు 3, 5 హెచ్ పి మోటార్లు నాలుగు, 7.5హెచ్‌పి మోటార్లు మూడు కొత్తగా బిగించడం జరిగిందన్నారు. ఏ వార్డులో కూడా నీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇద్దరు ఇంఛార్జ్‌లు, 23 మంది వాటర్ మెన్లతో పాటు మొత్తం 25 మంది సిబ్బంది విధుల్లో ఉన్నారని తెలిపారు. పట్టణంలో లైటింగ్‌కు సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. రైల్వే అండర్ పాస్‌కు సంబంధించి మూరు రూ.8 లక్షల అంచనా వేయడంతోటెండర్ ప్రక్రియ ప్రారంభించి లైటింగ్ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. పట్టణంలోని సర్వే నెంబర్ 25/1లో క్లబ్ రోడ్ లో నూతన పార్కు నిర్మాణానికి స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. ఎండాకాలంలో నీటి ఇబ్బంది తలెత్తకుండా పకడ్బంది చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా వార్త ప్రతినిధికి వివరణ ఇచ్చారు.

## విత్తన కొనుగోలుకు రశీదు తప్పనిసరి

■ పీఎం కిసాన్ డబ్బులకు రైతులు రిజిస్ట్రేషన్ చేయాలి

■ జిల్లా వ్యవసాయాధికారి బొవ్వల్ల వెంకటేష్



రైతు నేస్తం కార్యక్రమంలో రైతులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి బొవ్వల్ల వెంకటేష్

**భూత్పూర్, మే 13, ప్రభాతవార్త:** విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు తప్పనిసరిగా రశీదు పొందాలని, పీఎం కిసాన్ పథకం నుంచి డబ్బులు అందాలంటే ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లావ్యవసాయాధికారి బొవ్వల్లవెంకటేష్ అన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారులు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి బొవ్వల్ల వెంకటేష్ హాజరై రైతులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాబోయే నెల నుంచి విత్తన సీజన్ ఉంటుందని, రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా విత్తనాలు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. ఇందులోఎలాంటి పొరపాటుజరిగినా, నకిలీ అని తేలిన సంబంధిత విత్తన డీలర్‌పై చర్యలు తీసుకునే వీలుంటుందని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేష్ స్పష్టం చేశారు. ఇదే విధంగా పీఎంకిసాన్ పథకంలో డబ్బులురావాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని, ఇందుకోసం రైతులుతమ పట్టాదారు పాసుపుస్తకంతో పాటు ఆధార్‌కార్డును తీసుకుని మండల వ్యవసాయ విస్తరణాధికారిని కలువాలని సూచించారు. రైతులందరూ భూసార పరీక్షలు చేయించాలని, ఇందుకు తగినట్టేఎరువులను ఉపయోగించాలని సూచించారు. బీపీటి రకాన్ని రోహిణి కార్తెనాటికి పూర్తి చేసి నాట్లు నాటాలని రైతులకు సూచించారు. అనంతరం ఆయన మండలంలోని తెలంగాణ రీసెర్చ్ సీడ్స్ విత్తన దుకాణాన్ని తనిఖీ నిర్వహించారు. స్టాక్ రిజిష్టర్లు, స్థాక్ నిల్వల్ని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేష్ తనిఖీ చేశారు. ఇక్కడి కొంత మంది రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెల్సుకున్నారు. వెంట మండల వ్యవసాయాధికారి మురళీధర్ ఇతర అధికారులు ఉన్నారు.

## ఘనంగా తాయమ్మ జాతర ఉత్సవాలు

**నారాయణపేట టౌన్, మే 13 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణం శ్రీనగర్ కాలనీలో వెలసిన తాయమ్మ దేవత జాతర ఉత్సవాలను ఆ వార్డు వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణల మధ్య పూజలు నిర్వహించి నైవేద్యంగా తీపి వంటలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్‌తో బాటు సత్య రఘుపాల్‌రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు, ప్రజా ప్రతినిధులునాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల అతివేగానికి నియంత్రణ కరువు

■ ఇసుక లక్ష్యాన్ని నెరవేర్చాలని ట్రాక్టర్ డ్రైవర్ల వేగానికి అంతేలేదు

■ వేగాన్ని చూసి ఆందోళన చెందుతున్న పాదచారులు



దుందుభి వాగు నుంచి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు

**ఉప్పునుంతల, మే13 ప్రభాతవార్త:** బల్మూరు డివిజన్ పరిధిలోని పంచాయతీరాజ్ అధికారులు ఇష్టానుసారంగా రోజు అందజేయడంతో వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లకు రెవెన్యూ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. ఒక్కొక్కరికి 10 నుంచి 20 ట్రాక్టర్ల పేరిట అనుమతులు ఇవ్వడంతో ఇసుక మాఫియాదారులు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చాలని ట్రాక్టర్ డ్రైవర్లకు పూర్తిగా అధికారులుఅందజేయడంతో వారి వేగానికి అంతులేకుండా పోతుంది. మంగళవారం దుందుభి వాగు నుంచి భారీ సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వెళుతూ మండల కేంద్రమైన ఉప్పు నుంతలలో నడి రోడ్డుపై నిలిపివేస్తున్నారు .అనుమతులు ఇచ్చి నప్పటికీ వాటి పర్యవేక్షణ అతివేగాన్ని నివారించే అధికా రులు పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అతివేగంగా వస్తూ రోడ్డుపైనే నిలిచిపోవడం, నిలిచిపోయిన ట్రాక్టర్ పక్క నుంచి మరో ట్రాక్టర్ వెళ్తుండడం చూస్తుంటే ఎదురుగా వచ్చిన వాహనాలు ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రమైన ఉప్పునుంతల్లో ఇసుక ట్రాక్టర్ల అతివేగాన్ని నియంత్రించే వారే కరువయ్యారని గ్రామస్తులు దుమ్మెత్తిపోస్తున్నారు. ట్రాక్టర్లు రోడ్డుపై ఏవిధంగా వెళ్తుందో మంగళవారం నడుస్తున్న ట్రాక్టర్ల తీరు చూస్తే అర్థమవుతుంది. పంచాయతీరాజ్ అధికారులు ఏ గ్రామంలో సిసి రోడ్లు నిర్మిస్తున్నారు పత్రిక పరంగా విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దుందుభివాగు నుంచి అక్రమంగా తరలించేందుకు దొడ్డిదారి మార్గాలు ఎంచుకొని దుందుభిని తోడే స్తున్నారు. పంచాయతీరాజ్ అధికారులు ఇచ్చిన ప్రెసిడింగ్ ప్రకా రమే తాము అను మతులు ఇస్తున్నామని రెవెన్యూ అధికారులు సమాధానాలు ఇస్తున్నారు. ముఖ్యం గా ప్రొసిడింగ్ ఇచ్చే అధికా రులు పనుల పేరిట ఇస్తే ఇసుక మాఫియా దాని భావించి దొడ్డి దారిన అక్రమ సంపాదన పెంచుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిజంగా గ్రామాల అభివృద్ధి కోసంనిధులు కేటాయిస్తే అట్టి నిధుల తో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉండగా, పంచాయతీ రాజ్ బల్మూర్ డివిజన్ అధికారులు ఇష్టానుసారంగా సిసి రోడ్లు పనులు చేపడుతున్నట్లు ప్రొసిడింగులు అందజేస్తున్నారు. దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



అతి వేగంగా వెళ్తూ పల్టీ కొట్టిన ఇసుక ట్రాక్టర్

## ఇసుక అక్రమ రవాణా.. అడ్డుకున్న స్థానికులు

◆ పోలీస్ స్టేషన్‌కు తరలింపు, కేసు నమోదు



అక్రమంగా ఇసుక తరలించేందుకు సిద్ధంగా ఉన్న టిప్పర్

**చిన్న చింతకుంట, మే13 ప్రభాతవార్త:** పట్టపగలు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను స్థానికులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ మంగళవారం సాయంత్రం తరలించారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని వడ్డేమాన్ సమీపంలో అక్రమంగా ఇసుకను డంపు చేసి టిప్పర్‌ల ద్వారాఇతర ప్రాంతాలకుతరలిస్తుండగా గ్రామస్తులు చెలిమెల్ల బాలకృష్ణారెడ్డి, శివాజీ, నాగరాజు, జాంగిర్, వహీద్‌లు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆయన తెలిపారు. టిప్పరు నెంబర్ (ఏపీ 22 జేటి 7047,) జెసిబి నెంబర్ (టిఎస్ 34జె 6021) నంబర్ల గల వాహనాలను విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## 16న చికెన్ వ్యర్థాల టెండర్

**వనపర్తి క్రైమ్, మే 13 ప్రభాతవార్త :** స్థానిక మున్సిపాలిటీలో 2025 ,2026 ఆర్థిక సంవత్సరానికిగానుజిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో మాంసం, చికెన్, చేపల వ్యర్థాలకు టెండర్‌లో దక్కించుకుని తరలించే టెండర్ దారులు గత నెల 29న బహిరంగ వేలం నిర్వహించడంతో అనుకున్నంతగా స్థాయిలో దరఖాస్తులు రాకపోగా అట్టి బహిరంగ వేలాన్ని వాయిదా వేయడం జరిగింది. మళ్లీ చికెన్ వ్యర్థాల టెండర్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈనెల 16న మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రకటనలో తెలిపారు.

## భావితరాల కోసం భూమిని కాపాడుకోవాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



రైతు నేస్తం కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి రూరల్, మే 13 ప్రభాతవార్త:** రైతులు సేంద్రీయ వ్యవసాయం చేస్తూ భావితరాల కోసం భూమిని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి మంగళవారం నాగవరం రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ భూసారం తగ్గిపోయిందని, ప్రతి సంవత్సరం డిఏపి, యూరియా వంటి రసాయనిక ఎరువులు వాడుతూ పోతే అనతి కాలంలోనే భూమి నిస్సత్తువగా మారిపోయి భావితరాలకు పంటలు రాకుండా చవట నేలగా మారిపోతుందన్నారు. భావితరాలకు సైతం భూమి ఉపయోగపడి పంటలు పండాలంటే సేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. పంట వేసే 45 రోజుల ముందు జీలుగా పచ్చ రొట్ట పెసర జనుము వంటి పంటలు సాగు చేసి వాటిని భూమిలో దుక్కడం వల్ల మంచి సేంద్రియ ఎరువుగా మారుతుందని తెలిపారు. దీనితో పాటు పశువుల ఎరువు వాడటం వల్ల అధిక దిగుబడి రావటమే కాకుండా భూమి సారవంతంగా మారుతుందన్నారు. జిల్లాలో జీలుగ విత్తనాలు వెయ్యి పది క్వింటాలు సరఫరా అయ్యాయని, మరో రెండు వేల క్వింటాళ్ల విత్తనాలు పంపించాల్సిందిగా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఆన్‌లైన్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ సాగు, తెగుళ్ళ నివారణ పై సలహాలు, సూచనలు ఇస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. భారత దేశంలో ఆయిల్‌పామ్‌కు చాలా డిమాండు ఉందని, రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు ఆలోచించాలని సూచించారు. పంట చేతికి వచ్చే వరకు రైతులకు అంతరపంట సహాయం కింద ఎకరాకు 4 వేల రూపాయలు సహాయం చేస్తుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సుచరిత మాట్లాడుతూ ఆకుపచ్చ వ్యవసాయం చేయడం వల్ల భూమి సారవంతంగా మారటంతో పాటు అధిక దిగుబడి, పంట తెగుళ్లు తగ్గుతాయని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ మాట్లాడుతూ జీలుగా పచ్చ రొట్ట విత్తనాలు పిఎసిఎస్ కేంద్రాలలో ఇస్తారని వాటిని పొలాల్లో పండించి పూత దశలో రోటోవేటర్ ద్వారా దున్నటం వల్ల మట్టిలో కలిసిపోయి నేల సారవంతంగా మారుతుందన్నారు. ప్రస్తుతము జిల్లాకు ఒక వెయ్యి పది క్వింటాలు విత్తనాలు వచ్చాయని త్వరలోనే మరిన్ని క్వింటాళ్లు వస్తాయని ప్రతి రైతు పచ్చరొట్ట, పెసర, జీలుగ పంటలు తప్పనిసరిగా సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రమేష్‌రెడ్డి, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## పిల్లలమర్రికి మరో ఘనత

(మొదటి పేజీ తరువాయి)

ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, తెలంగాణ టూరిజం డిపార్ట్‌మెంట్ నుంచి ఉన్న ధ్రువీకరణ మేరకు 700ఏళ్ల నాటి వృక్షం అని నిర్ధారించడం జరిగింది. భారత దేశంలోని అతిపెద్ద మర్రిచెట్లలో ఇది ఒకటని అటవీశాఖ అధికారులుచెబుతున్నారు. ఈ చెట్టు సుమారు నాలుగు ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ చెట్టును మొదట పీర్ల మర్రిగా పిలిచేవారు. కాలక్రమంలో పిల్లల మర్రిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. చెట్టు శాఖోపశాఖలుగా విస్తరించడంతో దీని మొదలు ఎక్కడ అనేది తెలుసుకోలేనంతగా మారింది. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌శివారులో ఉండే పిల్లలమర్రి ప్రధాన శాఖ ఒకటి నేలమట్టం కావడంతో అధికారయంత్రాంగం అప్రమత్తమైంది. ఆర్కియాలజీ, వృక్షశాస్త్ర అధికారులు, అటవీ శాఖ అధికారులు చెట్టుకు చెదలు పట్టడంలో పరిశోధలు జరిపి, శతాబ్దాల చరిత్ర కలిగిన పిల్లలమర్రిని కాపాడుకొనేందుకు సెలైన్ సీసాలు వాడుతూ చికిత్స అందించి జీవం పోశారు.


## బ్యాంకు సిబ్బంది పైనే కేసులు పెడతారా!?

డిసిసిబి ఉమ్మడి మహబూబ్‌నగర్ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి



డిసిసిబి కాంప్లెక్స్ మెట్లు తొలగిస్తున్న బ్యాంకు సిబ్బంది

**వనపర్తి క్రైమ్, మే 13 ప్రభాతవార్త:** జీవనోపాధి కల్పిస్తే బ్యాంకు సిబ్బందిపైనే కేసులు పెడితే ఎలా అని డీసీసీబీ బ్యాంక్‌చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యవసాయ సహకార సంఘాలు బలోపేతం చేసి, సహకార సంఘాలకు ప్రభుత్వాలు చేదోడు వాదోడుగా ఉంటూ నెట్టుకొస్తున్న తరుణంలో 9 ఏళ్ల క్రితం 2016 లో సహకార సంఘాల సంస్థ ను ఆర్బిఐ బ్యాంకుగా పరిగణంలోకి తీసుకోవడంతో అప్పటి నుంచి ఇలాంటి లాపేక్ష విషయాలలో డీసీసిబీ బ్యాంక్ పనిచేయలేదని ఆయన అన్నారు. మంగళవారం డిసిసిబి బ్యాంక్ పరిధిలో ఉన్న కాంప్లెక్స్ షాపుల ముందు ఉన్న మెట్లను తొలగిస్తున్న సందర్భంగాఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన చేయకముందు 2002లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సమీపంలో 22 సెటర్లతో కూడిన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టింది. అప్పుడున్న వాల్యువేషన్ ప్రకారం పట్టణంలో నిరుపేదలైన అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలన్న ఉద్దేశంతో కాంప్లెక్స్‌లో ఉన్న షాపులను కేటాయించడం జరిగింది. తదనంతరం వ్యవసాయ సహకార సంఘం అనుబంధమైన డీసీసీబి బ్యాంకుగా ఉద్భవించాక కాంప్లెక్స్‌లో ఉన్న నిర్వాహకులు ఖాళీ చేయాలని నోటీసుల ద్వారా వేడుకోవడం జరిగింది. దీంతో ప్రభుత్వ రంగ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత డిసిసి బ్యాంక్ సంస్థకు నిర్వాహకులకు ఉందని ఆయన అన్నారు. కొందరు అనాలోచిత ఆలోచన వల్ల డిసిసిబి బ్యాంక్ అధికారులపై దురుసుగా విమర్శించడం సరైన కాదని పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారు తిరగబడడం సరైనది కాదని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతఅధికారులు, ప్రజా ప్రతినిధులు సలహాల సూచనల మేరకు అప్పట్లో నిర్మించిన కాంప్లెక్స్ ను బ్యాంకు కోసం వినియోగిస్తామని వివరించారు. షాపు యజమానులు సహకరించే ప్రయత్నం చేయాలి గానీ రాద్ధాంతం చేయొద్దని పేర్కొన్నారు. కొందరి వక్రబుద్ధి వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అందరు సహకరిస్తే సమస్య సద్దుమణుగుతుందని తెలియజేశారు. కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వెళ్లడం వల్ల కొంత ఉద్రిక్తత నెలకొందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సహకార సంఘాల డైరెక్టర్లు, డిసిసి బ్యాంక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మీడియా ఎదుట మాట్లాడుతున్న డిసిసిబి ఉమ్మడి జిల్లా చైర్మన్

## శిక్షణ తరగతుల సమయం ఒంటి గంట వరకు నిర్వహించాలి

◆ పీఆర్టీయూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్



**మహబూబ్‌నగర్, మే 13 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా రేపు ప్రారంభమయ్యే ఉపాధ్యాయ శిక్షణ తరగతుల యొక్క సమయాన్ని మార్పు చేయాలని పీఆర్టీయూ టీఎస్‌స్టేట్ సెక్రటరీ అమరేంద్రసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతల యొక్క వేడి చాలా గణనీయంగా ఉండడం వలన, ఉష్ణోగ్రత 45 డిగ్రీలు దాటుతున్న ప్రస్తుత సందర్భంలో శిక్షణ సమయాన్ని ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే విధంగా మార్పులు చేయాలని తెలంగాణ విద్యాశాఖ ను కోరుతున్నామని అన్నారు. మండల స్థాయిలో నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణకేంద్రంలో సరైన మౌలిక వసతులు కూలర్స్ మంచినీటి సౌకర్యాలు కల్పించాలని మరియు ఆరు నెలలలోపు పదవి విరమణపొందే ఉపాధ్యాయులను శిక్షణతరగతుల నుండి మినహాయించాలని రాష్ట్ర విద్యా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## తెలంగాణా వెప్ సెట్ ఫలితాలలో సత్తా చాటిన అంబటిపల్లి విద్యార్థి

**లింగాల, మే 13 ప్రభాతవార్త:** తెలంగాణ వెప్ సెట్ ఫలితాలలో మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి మనుమడు ప్రణవ్ రెడ్డి సత్తా చాటుతూ 398 వ ర్యాంకు సాధించాడు. జంబుల జగన్ మోహన్ రెడ్డి అన్నపూర్ణ దంపతుల కుమారుడైన ప్రణవ్ రెడ్డి ఏడవ తరగతి వరకు కొల్లాపూర్ లో చదివాడు. ఎనిమిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాదులో విద్యాభ్యాసం చేశాడు. తెలంగాణ వెప్ సెట్ ఫలితాలలో ప్రతిభ కనబరుచుతూ ప్రణవ్ రెడ్డి మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల అతని చిన్నాన్న సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంచి సంబరాలు చేసుకున్నారు. కంప్యూటర్ సైన్స్ చేసి భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలన్నదే లక్ష్యమని ప్రణవ్‌రెడ్డి అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం లెక్చరర్ల సూచనలు పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. తెలంగాణ వెప్ సెట్ ఫలితాలలో ప్రతిభావంతుడు ప్రణవ్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

ఐకెపి లేదా శ్రీనిధి ద్వారా లోన్స్ వచ్చేలా చేయాలని ఒకవేళ అర్హులైన వారు ఇల్లు కట్టుకునేందుకు నిరాకరిస్తే వారి నుండి లెటర్ ను రాయించి తీసుకుని రద్దు చేయాలని మెటీరియల్ చార్జెస్, మేస్త్రికి ఇవ్వవలసిన డబ్బులను కూడా పరిశీలించాలని, ఇసుక పంపిణీ గురించి సంబంధిత తహసీల్దారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి అసలైన లబ్ధిదారులు ఎవరనేది సిగ్రిగేట్ చేసి గుర్తించాలని, అప్లికేషన్‌సరిగా ఉంటే సిబిల్ స్కోరు వివరాలను పరిశీలించేందుకు బ్యాంక్ మేనేజర్లకు ఎన్ని అప్లికేషన్లను పంపించారని అడిగి తెలుసుకున్నారు. సిబిల్ స్కోరు కోసం పంపించిన వాటిని బ్యాంకర్లతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకోవాలని. అసలైన లబ్ధిదారులు ఎంపిక చేసేందుకు ప్రజా ప్రతినిధులకు అప్లికేషన్ల వివరాలను వారితో కలిసి వెరిఫై చేయాలనీ లబ్ధిదారులకు లోన్ మంజూరు కొరకు నాన్ ఆపరేటివ్ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించాలని. యాభై వేలయూనిట్ కోసం కొన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి, గ్రౌండింగ్ చేసి అప్రూవల్ కోసం పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లాపరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, హౌసింగ్ పిడిభాస్కర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీనివాస్, మండలస్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ పరీక్షల్లో మాంటిస్సోరి పాఠశాల విద్యార్థుల విజయ దుందుభి

**అలంపూర్ మే 13 ప్రభాతవార్త:** స్థానిక మాంటిస్సోరి పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 2024.2025 విద్యా సంవత్సరానికి గాను జరిగిన సీబీఎస్ఈ బోర్డు పరీక్షలలో అసాధారణ ఫలితాలను సాధించి విద్యా రంగంలో సాటిలేని విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి ్మ మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం పరీక్షలు రాసిన మొత్తం 333 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత తో 319 విద్యార్థులు 95.50 సాధించడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు సందీప్ రెడ్డి 488/500 98శాతం మార్కులతో జిల్లాల్లో ప్రథమ స్థానం, సాయి అహల్య 484/500 మార్కులతో ద్వితీయ స్థానం, కార్తిక్ యాదవ్ 480/500 మార్కులతో తృతీయ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు 450/500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య ఏకంగా 37 గా ఉండడం పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తుంది. విద్యాబోధన మరియు ఫలితాలలో 1998 సంవత్సరం నుండి మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో పాఠశాల ప్రతిష్టాత్మక స్థానం ఆక్రమిస్తుంది ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేఎన్ వి రవి ప్రకాష్ మాట్లాడుతూ సీబీఎస్ఈ తో పాటు ఎస్ఎస్సి పరీక్షలలోనూ మాంటిస్సోరి విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించడం విశేషమైన విషయం అని కొనియాడారు ఈ ఉన్నత ఈ విజయం సాధించిన విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులకు మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.